www.netifocusnews.com

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక






## రైతాంగానికి మద్దతుగా ఎర్రబెల్లి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు
ఆగస్టు 20:

**జనగామ జిల్లా దేవరుప్పుల** మండలం సింగరాజుపల్లి గ్రామంలో రైతులు తమకు రుణమాఫీ కాలేదని నేడు చేపట్టిన ధర్నాకి మద్దతుగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుణమాఫీ ఎగ్గొట్టి రైతులతో ఈ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని అన్నారు. మొదటగా రైతు రుణ మాఫీకి 49,500 కోట్లు అవసరం అని చెప్పి, మళ్లీ మాట మార్చి కేబినెట్లో 31 వేల కోట్లు సరిపోతా యని చెప్పి, మళ్లీ మాట మార్చి బడ్జెట్లో కేటాయించింది కేవలం 26 వేల కోట్లు మాత్రమే ఇందులో మూడు విడతల వారీగా చివరగా చేసిన రుణమాఫీ కేవలం 17 వేల కోట్లు మాత్రమే ఈ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మాటిమాటికి మాట మార్చి రైతులను మోసం చేస్తుందన్నారు. రుణమాఫీ కాక ఆందోళనలో ఉన్న లక్షలాది మంది రైతులకు తాము తమ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఆరు కాలం కష్టపడి పండించిన రైతుకు ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతుల పట్ల చిన్నచూపు చూస్తూనే ఉంది, పాలకుర్తి నియోజకవర్గంలో కనీసం పంట పండించుకునేందుకు రైతుల కు సాగునీరు కూడా అందియ లేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది, వెంటనే ప్రభుత్వం దిగివచ్చి పూర్తిగా రుణమాఫీ చేసి అలాగే రైతులకు సాగునీరు అంది ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కనీసం 40 శాతం రుణమాఫీ కాకముందే రుణమాఫీ అయిపోయిందని సంబరాలు చేసుకోవడం చూస్తుంటే ఈ ప్రభుత్వం రైతుల పట్ల ఎంత దూర్మార్గ ధోరణిలో ఉందో తెలుస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా రుణమాఫీ కావాల్సిన రైతులు 47లక్షల మంది ఉంటే కేవలం 22లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేసి రుణమాఫీ అయిపోయింది అని చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. రైతు రుణమాఫీకి ప్రభుత్వం చేసింది గోరంతా అయితే ప్రకటనలకు ఖర్చు చేసింది కొండంత ప్రతీ ఒక్కరైతుకి న్యాయం అయ్యే వరకు ఈ పోరాటం ఆగదు అని ప్రతీ ఒక్కరైతుకి రుణమాఫీ చెయ్యాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## వర్షాలతో ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా చూడాలి

### - కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి ప్రతినిధి,
నేటి ఫోకస్ న్యూస్:

రానున్న 5రోజులు జిల్లాలో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, ధరణి, ఎల్ఆర్ఎస్‌పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా ఖమ్మం నుండి రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యి కలెక్టర్లకు సూచనలు చేశారు.రానున్న 5రోజులు అక్కడక్కడ భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఎక్కడా ప్రాణ ఆస్థి నష్టాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలనీ సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, ధరణి పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ మేరకు కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటుచేసి పలు సూచనలు చేశారు. మున్సిపాలిటీలు, పంచాయతీ రాజ్, విద్యుత్ అధికారులు సమన్వయంతో పని చేసి వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రతిరోజు మురుగు కాలువలు శుభ్రం చేయడం, రోడ్లపై గుంతలు పూడ్పించడం, శిధిలావస్థ భవనాలు గుర్తించి అందులో నివసిస్తున్న వారికి నోటీసులు ఇచ్చి సురక్షిత ప్రాంతానికి తరలించాలని సూచించారు. పాత వంగిన విద్యుత్ స్తంభాలు ఉంటే మార్చాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు.

మున్సిపాలిటీ పరిధిలో షాపింగ్ కాంప్లెక్స్ లు వాటికి ఉన్న సెల్లార్‌లు వాహనాల పార్కింగ్ కు మాత్రమే ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని ఎవరైనా సెల్లార్‌ను ఇతర అవసరాలకు ఉపయోగిస్తుంటే భారీ జరిమానాలు విధించి చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్ఆర్ఎస్‌లో దరఖాస్తు చేసుకున్న వాటిని రెగ్యులరైజ్ చేసేలా యాప్ డౌన్లోడ్ చేసుకొని క్షేత్రస్థాయిలో కార్యాచరణ చేపట్టి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లు, డిపిఒను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, దోమల నివారణకు చర్యలతో పాటు జ్వరం వస్తున్న అనుమానిత వ్యక్తుల నుండి రక్త నమూనాలు సేకరించి పరీక్షలు చేయించాలన్నారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి కేసులు ఎక్కడ నమోదైన ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఆర్డీఓ పద్మావతి, జడ్పి సి. ఈ ఓ యాదయ్య, విద్యుత్ శాఖ ఎస్. ఈ రాజశేఖరం, డి. ఈ శ్రీనివాస్, డి.పి ఓ రమణ మూర్తి, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, కొత్తకోట మున్సిపల్ కమిషనర్ సూర్యకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి..

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్
కంటోన్మెంట్-ఆగస్ట్ 20:

**ఆధునిక భారత రూపకర్త, ఐటీ** విప్లవ పితామహుడు, మాజీ ప్రధాన మంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఘన నివాళి అర్పించారు. అంబేద్కర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, రాజీవ్ గాంధీ ఫౌండర్ ముప్పిడి గోపాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శాంసన్ రాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భాలంరాయి చౌరస్తా లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే శ్రీగణేష్ నివాళులర్పించారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాజీవ్ గాంధీ ముందుచూపు వల్లే భారతదేశం ఇప్పుడు ఆర్థిక, సాంకేతిక రంగాల్లో పటిష్టంగా మారిందని, స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్, యువతకు 18ఏండ్లకే ఓటు హక్కు కల్పించడం వంటి నిర్ణయాలు కూడా రాజీవ్ హయాంలో తీసుకున్నవే అని గుర్తుచేశారు. రాజీవ్ గాంధీ ఆశయాల మేరకు యువతను అన్ని రంగాల్లో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు...ఈ కార్యక్రమంలో మురళి, సదానంద గౌడ్, బద్రీనాథ్ యాదవ్, అరుణ్ యాదవ్, తేజ్ పాల్, సంతోష్ యాదవ్, సంద్రపాటి నాగరాజు, దర్గా రవికుమార్, బల్వంత్ రెడ్డి, తెలంగాణ ఎమ్మార్పీఎస్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ ఇటుక గోపి, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు

**ఎడ్యుకేషన్ సిద్ధాంతాల పాలసీ ల రూపకర్త రాజీవ్ గాంధీ..**

**బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్..**



ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 20:

భారతదేశ ఐటీ, టెలికాం రంగాల పితామహుడు మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలను మంగళవారం బోయిన్ పల్లి ప్లే గ్రౌండ్ వద్ద, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. జంపన మాట్లాడుతూ... ఆయన హయాంలోనే దేశంలో ఐటీ, టెలికాం విప్లవానికి పునాదులు పడ్డాయని, 21వ శతాబ్దిలో దేశాన్ని కొత్త దిశగా నడిపించి దిశానిర్దేశం చేశారు. భారత్ 7వ ప్రధానమంత్రిగా 1984 నుంచి1989 వరకు సేవలందించారు. తనకు ఇష్టమైన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై దృష్టి పెట్టి దేశాన్ని అంతర్జాతీయ స్థాయిలో ఎదిగేలా చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమరెందర్ రెడ్డి, సదా, రాజు, ముఖేష్, రియాజ్, అరుణ్ యాదవ్, హరి,

# జనవికాస ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం




పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఆగస్టు 20

మండలం కేంద్రంలోని పెద్దవంగర గ్రామంలో గ్రామపంచాయతీ తొర్రూర్ మెడికేర్ మల్టీస్పెషాలిటి హాస్పటల్ వారి సాహకరంతో మంగళవారం ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఐ క్యాంపు వారు మాకన్న రావడం జరిగింది. ఉచితంగా రక్త పరీక్షణలు షుగర్ టెస్ట్ లు చేసి 180 మందికి మందులు పంపిణీ చేయడం జరిగింది.డాక్టర్ కోట. నరేష్ వారి యొక్క విలువైన సమయం ఇచ్చి వైద్యం చేయడం గోప్ప అవకాశం మనం సద్వినియోగం చేసుకొవాలని సెంటర్ మేనేజర్ వై.రమ చెప్పడం జరిగింది. పరిశుభ్రతా పాటించాలని చెప్పారు. దేవి కార్యక్రమంతో మెడికేర్ సిబ్బంది. కిరణ్ రాదక్రిష్ణ ఆర్.సంధిప్ పాల్గొన్నారు.కాఆర్డినేటర్ జె. శైలజ ఎం. శ్రీభారాణి గ్రామ కార్యదర్శి నరేష్ కారోబోర్ కుమర్ స్వామి.సిహెస్ సిద్దు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..



## ఘన సన్మానం

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్) ఆగస్టు : 20

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నాగల్గిద్ద మండలంలోని మావినెల్లి గ్రామానికి చెందిన జాబ నాగప్ప ఇల్లు విద్యుత్ ఘాతంతో కాలిపోయిన విషయం తెలుసుకుని వారికి సహాయం చేయడానికి గ్రామానికి విచ్చేసిన గుర్రపు మచ్చేందర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్ ఘన స్వాగతం పలికి గణేష్ పాటిల్ గారు సన్మానం చేయడం జరిగింది.

## ప్రభుత్వ పరిపాలన విధానం సమావేశంలో పాల్గొన్న- బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్



ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్) ఆగస్టు : 20

సికింద్రాబాద్, పారడైజ్ పీజీ కళాశాల ప్రాంగణంలో ఏకమైన ప్రభుత్వ పరిపాలన విధానం పట్ల సంపూర్ణ అవగాహన కలిగిన ప్రముఖుల సమావేశంలో పాల్గొన్న బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముందు ముందు బంగారు భవిష్యత్తు కాలం ఉందని త్వరలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రముఖ ప్రముఖ నాయకులతో సెప్టెంబర్ నెలలో కలిసి అభివృద్ధి పదం గురించి ఆలోచించి మంచి మార్పులు తీసుకొస్తామని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని సాధిస్తామని తెలియజేశారు. ఈ యొక్క సమావేశంలో రవి కిరణ్, మోహన్, రాజేష్ గారు, మాధవి, సోనీ, ఎన్ రాజేష్ గారు, మరియు ప్రముఖ మేధావులు పాల్గొన్నారు.



## పామును పట్టేసిన కృష్ణ సాగర్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామంలో లక్ష్మణ్ గౌడ్ ఇంట్లో దూరిన ఓ పామును సాగర్ స్నేక్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కృష్ణసాగర్ పట్టుకున్నారు. లక్ష్మణ్ గౌడ్ ఇంట్లో ఓట్లకు వేలాడిన జెర్రీ పోతును చూసి ఆయన కూతురు దివ్యశ్రీ తీవ్ర భయాందోళనకు గురై గట్టిగా కేకలు వేసింది. వెంటనే కృష్ణ సాగర్ కు ఫోన్ చేసి పిలిపించారు. ఆయన ఓట్ల మధ్యన ఉన్న పామును ఎంతో చాకచక్యంగా పట్టేసి అడవిలో వదిలేశారు. ఈ పరిణామంతో లక్ష్మణ్ గౌడ్ కుటుంబీకులు భయాందోళనకు గురికాగా కృష్ణ సాగర్ పామును పట్టుకోవడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు. కృష్ణ సాగర్ సేవలను అభినందిస్తూ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వనపర్తి జిల్లా కేంద్రంలో నూతన గృహప్రవేశాలు చేసుకున్న జర్నలిస్టులకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. దిశ రిపోర్టర్ ఏబీఎన్ రాము, వెలుగు రిపోర్టర్ శ్రీనివాసరావు తో పాటు మరో రిపోర్టర్ వనపర్తిలో నూతనంగా ఇండ్లు నిర్మించుకున్నారు. ఈ సందర్భంగా రాఖీ పౌర్ణమి శుభ సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం వారు బంధుమిత్రుల సమక్షంలో గృహప్రవేశాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హాజరు కాకపోవడంతో మంగళవారం వారి ఇండ్లకు ప్రత్యేకంగా వెళ్లి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, దేవర్ల నరసింహ, చిట్యాల రాము, జర్నలిస్టు శ్రీనివాస యాదవ్ దంపతులు, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా రాఘవ్‌గౌడ్

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాకి ముఖేష్,బోనకల్లు ఆగస్టు 20:**

బీజేవైఎం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్గా జిల్లాలోని బోనకల్ గ్రామానికి చెందిన యార్లగడ్డ రాఘవను ఎంపిక చేస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చేవెళ్ల మహేందర్ మంగళవారం నియామక ఉత్తర్వులను విడుదల చేశారు. ఈ సందర్భంగా యార్ల గడ్డ రాఘవ మాట్లాడుతూ... మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధి ఎంతగానో జరిగిందని ఆయన నాయకత్వంలో నాలాంటి యువకులకు అవకాశం కల్పించటం ఆనందంగా ఉందన్నారు. బీజేవైఎం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయిలో పదవి అప్పగించి నందుకు జిల్లా అధ్యక్షులు గేల్లా సత్యనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, బి జె



వై ఎమ్ జిల్లా అధ్యక్షులు ఆనంతు ఉపేందర్ గౌడ్, మండల అధ్యక్షులు విరపనేని అప్పారావు, బి.జె పి మండల జనరల్ సెక్రెటరీ గంగుల నాగయ్య, జిల్లా నాయకులకు, రాష్ట్ర నాయకులకు మండల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నూతన కమిటీని ఎంపికలో బోనకల్ కు ఈ పదవి దక్కటం పట్ల బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



# ఆట వస్తువులు అందించిన గుబ్బపు మచ్చేందర్ ఫౌండేషన్

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి) ఆగస్ట్ :20**

నాగలిగిద్ద మండలంలోని ముక్తాపూర్ గ్రామానికి చెందిన ప్రాథమిక పాఠశాల యందు విద్యార్థిని విద్యార్థులకు విద్యతోపాటు ఆటపాటలు కూడా చాలా అవసరమని అన్ని రకాల ఆట వస్తువులు అందించిన గుబ్బపు వచ్చేందర్ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, సంతోష్ నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు రమేష్ , సంగమేశ్వర్ , బాబు శెట్టి, లింగమయ్య, తదితరులు పాల్గొన్నారు

# హిందూ మహిళలపై అత్యాచారలకు వ్యతిరేకంగా ర్యాలీ

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి)**





వికారాబాద్ జిల్లా మోమిన్ పెట్ మండలంలో బంగ్లాదేశ్ లో హిందువుల పైన జరిగిన అరాచకాలు ఆకృత్యాలు దోపిడీలు నరికివేత చంపివేత హిందూ మహిళల పైన జరిగిన అత్యాచారల కు వ్యతిరేకంగా మోమిన్ పెట్ గ్రామంలో రాజకీయాలకు అతీతంగా మోమిన్ పేట లో సంపూర్ణ బంధు పాటించి గ్రామంలో ర్యాలీ నిర్వహించినారు

# బిఆరెస్ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలి



**- మండలాధ్యక్షుడు పండిత్ రావ్.**

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ ఆగస్టు 20:**

టిఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని వంగూరు మండల కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షులడు పండిత్ రావ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రమంతా రైతు రుణమాఫీ సంబురాలు చేసుకుంటున్న తరుణంలో బిఆరెస్ పార్టీ నాయలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని పడ్డారు ఆయన మండిపడ్డారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తున్న ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ జరుగుతున్న శుభ సందర్భంలో ఎవ్వరికీ జరగడం లేదని అసత్య ప్రచారం చేయడం సరికాదన్నారు. దాదాపు రూ. 2 లక్షల లోపు ఉన్న బ్యాంక్ రుణాలు ఆధార్ కార్డుల నెంబర్ లు సరిగా లేకపోవడం పేర్లు తప్పుగా ఉండడం, తెల్ల రేషన్ కార్డులు లేకపోవడం వల్ల మాఫీ కాలేదన్నారు. ఎవరైతే రైతులు రుణమాఫీ కాకపోతే సంబంధిత అధికారులను సంప్రదించి రేషన్ కార్డులు అన్ని సరి చేసుకున్న అన%శీ%తరం రుణమాఫీ జరుగుతుందన్నారు. రైతుల రుణమాఫీ విషయంలో రైతులు ఎవ్వరు ఆందోళన చెందవద్దన్నారు. బిఆరెస్ నాయకులు చెప్పే మాయమాటలు ఎవ్వరూ నమ్మవద్దని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు మధుకర్ రెడ్డి, సీనియర్ నాయకులు యాదగిరి రావ్, తిరుమలేష్, వెంకట్ రెడ్డి, జంగయ్య, రఫీ, పాండు, విష్ణు, కృష్ణ, చిన్నయ్యలతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా బోనాల సంబరాలు



**- గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు...**

**- మహిళలంతా బోనంకుండతో ఊరేగింపు**



**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, ఆగస్టు 20:**



అమ్రాబాద్ మండల పరిధిలోని వెంకటేశ్వర బావి, మాధవన్ పల్లి గ్రామాలలో ఘనంగా బోనాల సంబరాలు నిర్వహించుకున్నారు. మంగళవారం ఆయా గ్రామాలలో గ్రామ దేవతకు నైవేద్యం పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో మహిళలు, పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున బోనాల ఉత్సవాల్లో పాల్గొని సంబరాలు నిర్వహించుకున్నారు. ఉత్సవాల సందర్భంగా బంధుమిత్రులు అధిక సంఖ్య లో హాజరు కావడంతో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ సతీమణి.. సిబిఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చిక్కుడు అనురాధ బోనాల సంబరాలు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు, యువకులు సంబరాల్లో మునిగితేలారు.